క్లుప్తంగా

గీత కార్మికుడికి గాయాలు

వీణవంక: ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగోని వీరయ్య అనే గీత కార్మికుడు తాటి చెట్టుపై నుంచి జారి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం తాటి వనంలో తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారడంతో చెట్టు కింద పడ్డాడు. నడుము, తలకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట: వెంకటేశ్వరపల్లిలోని బుడిగజంగాలకాలనీలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చింత రామస్వామి అనే వ్యక్తి అక్రమ నిల్వ చేసుకున్న 23 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు..

వీణవంక: పోతిరెడ్డిపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. వాగు నుంచి ఇసుక తరలిస్తుండగా వల్భాపూర్ వద్ద పట్టుకొని ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు. డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

గ్రామసభల్లో ప్రజాభిప్రాయ సేకరణ

శంకరపట్నం: నల్లవెంకయ్యపల్లి, గుడాటిపల్లె గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మొలంగూర్ పంచాయితీ పరిధిలోని నల్లవెంకయ్యపల్లి, గుడాటిపల్లె అనుబంధ గ్రామాలు కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాగా.. కొంతమంది మొలంగూర్ గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లు ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

వీణవంక: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇంటర్‌మీడియట్ జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.

రామడుగు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కరీంనగర్‌రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ అన్నారు. మంగళవారం గుండి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సైజ్ సిబ్బంది అనిల్, స్వప్న, శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు

హుజూరాబాద్: హైకోర్టు ఉత్తర్వులకు లోబడి విశ్వ ప్రగతి పాఠశాల బడి భవనాన్ని వెంటనే ఖాళీ చేయాలని, ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంఈవో భూపతి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాకారులు

హుజూరాబాద్: ఈనెల 12, 13ల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం కళాకారులు ఆవిష్కరించారు. నేర్నాల కిషోర్, గిన్నారపు శాంతిరాజ్, నమిండ్ల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

హుజూరాబాద్: ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 12న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరగనున్నట్లు ఎంపీడీవో తూర్పాటి సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఓటరు జాబితాపై ఉదయం 11 గంటలకు సమీక్ష ఉంటుందన్నారు.

ఆశ కార్యకర్తల అరెస్ట్



అరెస్టయిన ఆశ కార్యకర్తలు

శంకరపట్నం: హైదరాబాద్ వెళ్లకుండా మండలంలోని ఆశ కార్యకర్తలను అరెస్ట్ చేసి కేశవపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాన పనికి కనీస వేతనం చెల్లించాలనే డిమాండ్‌తో ఆశ కార్యకర్తలు సమీకృత కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో హైదరాబాద్ తరలివెళ్లేందుకు సిద్ధమైన వారిని అరెస్ట్ చేసి సాయంత్రం విడిచిపెట్టారు.

తెలంగాణ తల్లి పేరుతో చరిత్రపై దాడి



గన్నేరువరంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న రసమయి బాలకిషన్



తిర్మలాపూర్‌లో నినాదాలు చేస్తున్న సుంకె రవిశంకర్, నాయకులు

గన్నేరువరం: తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ చరిత్ర, అస్థిత్వంపై దాడి చేయడమేనని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం గన్నేరువరంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు వెంకన్న, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, గూడెల్లి తిరుపతి, మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్, రవి, డైరెక్టర్లు రవి, అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీనివాస్, సురేశ్, భూమయ్య, తిరుపతి, బాలయ్య, ఈదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: వెలిచాల, తిర్మలాపూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. తిర్మలాపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ క్షీరాభిషేకం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, నాయకులు వీర్ల రవీందర్‌రావు, వీర్ల సంజీవరావు, పెరుమాండ్ల శ్రీనివాస్, అరపెల్లి ప్రశాంత్, పూడూరి మల్లేశం, చాడ శేఖర్‌రెడ్డి, పెంచాల మల్లారెడ్డి, చాడ ప్రభాకర్‌రెడ్డి, ఎడవెల్లి పాపిరెడ్డి, లంక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే దుశ్చర్యలకు పాల్పడుతోందని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. గడ్డం నాగరాజు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి, రామంచ గోపాల్‌రెడ్డి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, మర్రి అశోక్‌యాదవ్, బోడ శేఖర్, జెగ్గిపోతుల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. పెద్దపాపయ్యపలి గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇరుమల్ల రాణిసురేందర్‌రెడ్డి, సంగెం ఐలయ్య, వర్దినేని రవీందర్‌రావు తదితరులున్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు క్షీరాభిషేకం చేశారు. సోమారపు రాజయ్య, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

రామడుగు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, ఎంపీడీవో రాజేశ్వరి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు శుక్రుద్దీన్, నాయకులు బొమ్మరవేని తిరుపతి, కాడె శంకర్, శ్రీను, బాలాగౌడ్, జవ్వాజీ అజయ్ పాల్గొన్నారు.

గంగాధర: ఆటల పోటీలతో మానసికోల్లాసంతోపాటు ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాము, నాయకులు వెలిచాల తిరుమల్‌రావు, తోట కరుణాకర్, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జల్సాల కోసమే అసెంబ్లీ వాయిదా



మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: తెలంగాణలో ఒకవైపు శీతాకాల సమావేశాలున్నా సీఎం రేవంత్‌రెడ్డి జల్సాల కోసమే జైపూర్ వెళ్లారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల వాయిదాపై హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం మాట్లాడారు. తెలంగాణ ప్రజలు సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని పక్కనపెట్టి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించకుండా వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చినా అసెంబ్లీ వాయిదా వేయడం సిగ్గుచేటన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం



విరాళం అందిస్తున్న దాత

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు పట్టణానికి చెందిన బిమనాతిని రాజు రూ.18,018 విరాళం అందించారు. ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్‌గౌడ్ విరాళం అందుకున్నారు. ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, దండె సత్యానందం, మునిగాల సుధాకర్‌గౌడ్, ఐట్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

జమ్మికుంట: ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలుంటాయని డీఆర్‌డీవో శ్రీధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో భీమేశ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధిహామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. శాయంపేట గ్రామంలో 3లక్షల ఎంబీ రికార్డు ఎలా చేశారని, అవకతవకలు జరిగాయని, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, సీవోలపై మండిపడ్డారు. మండలంలోని 20 గ్రామాల్లో వచ్చిన పనుల వివరాలు చదివి వినిపించారు. అసిస్టెంట్ పీడీ కృష్ణ, విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఆర్‌పీ సుశీల, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందిస్తున్న రాజు స్నేహితులు

చిగురుమామిడి: మండల కేంద్రానికి చెందిన గూడెం రాజు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా.. తోటి క్లాస్‌మేట్లు(1989–90 10వతరగతి) తమ ఔదార్యం చాటారు. వారు జమ చేసిన రూ.52వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును రాజు భార్య లక్ష్మి పేరున అందించారు.

చొప్పదండి: పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ సుంచు భూమయ్య(36) మంగళవారం మృతిచెందగా.. దహన సంస్కారాలకు రామకృష్ణ సేవాసమితి సభ్యులు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.

వరికొయ్యలు కాల్చొద్దు



సైదాపూర్: కాల్చిన వరికొయ్యలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

శంకరపట్నం: వరికొయ్యల అవశేషాలను కాల్చొద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. కరీంపేట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి 50కిలోల ఎస్ఎస్‌పీ, 10కిలోల యూరియా వరికొయ్యల అవశేషాలపై చల్లడంతో కుళ్లిపోతుందన్నారు. రోటోవేటర్‌తో కలియదున్నాలని సూచించారు. వరికొయ్యలు కాలిస్తే పుడమికి మేలు చేసే కీటకాలు నశించిపోతాయన్నారు. ఏఈవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సైదాపూర్: వరికొయ్యలను కాల్చితే భూమిలో పోషకాలు పోతాయని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం సైదాపూర్‌లో హార్వెస్టింగ్ క్షేత్రాలను సందర్శించారు. ఏవో వైదేహి, ఏఈవో సుష్మ, రజనీకాంత్, వంశీ, రాజు, రైతులున్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ



విద్యార్థులకు ప్యాడ్లు అందిస్తున్న జగదీశ్వర్

హుజూరాబాద్: పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో 140 మంది విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ ప్యాడ్లను పంపిణీ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి



మంత్రిని కోరుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గతంలో మంజూరై పెండింగ్‌లో ఉన్న పనులు, నూతన పనులకు నిధుల మంజూరుపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. మొదటి దశలో రూ.100కోట్ల నిధులు మంజూరు చేస్తానని, పెండింగ్ పనుల పూర్తికి అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. హైలెవెల్ వంతెనలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

బీఆర్ఎస్ నాయకుల తీరు సరికాదు

హుజూరాబాద్: తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంపై బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

హుజూరాబాద్: వరంగల్ జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ తరఫున పాల్గొన్న విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. విద్యార్థులకు మంగళవారం సన్మానోత్సవ కార్యక్రమం జరగగా.. సీఐ తిరుమల్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎక్సైజ్ ఎస్ఐ వినోద్‌కుమార్, ఎస్ఐ యూనస్ ఆలీ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఖాలీద్‌హుస్సేన్, నాయకులు తదితరులున్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో

రామడుగు: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ఏసీడీపీవో నర్సింగరాణి మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో ఎన్నో నష్టాలుంటాయని, ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, సూపర్‌వైజర్ రమాదేవి, మహిళా సాధికారిత కేంద్రం జెండర్ ప్రత్యేకాధికారి శైలజ, అంగన్‌వాడీ టీచర్లు వసుమతి, లలిత, అంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుజూరాబాద్: వరంగల్ రోడ్డు నుంచి పెద్దపాపయ్యపల్లి గ్రామానికి ఎస్సారెస్పీ వెళ్లే రహదారి బురదమయంగా మారింది. రహదారికిరువైపులా ముళ్లపొదలు పెరిగి రహదారి భయకరంగా మారింది. రహదారిని బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బాపురెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ, సెల్ నం.: 9440818421

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

జాతీయ గణిత దినోత్సవం

రామడుగు: రామడుగులోని జిల్లాపరిషత్ పాఠశాలలో రామానుజన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ గణిత ఫోరం కరీంనగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంలో ప్రతిభా పోటీలు నిర్వహించారు. ప్రథమ జి.కావ్య(గోపాల్‌రావుపేట), ద్వితీయ ఎస్.మనీషా(రామడుగు), మూడో స్థానం కావ్య(దేశరాజ్‌పల్లి), రెసిడెన్షియల్ పాఠశాలలో కె.రిష్మిత, లిఖిత(మోడల్ స్కూల్ రామడుగు), నాగరాణి(కస్తూర్బాగాంధీ పాఠశాల వెదిర) గెలుపొందారు. మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అభినందించారు. పద్మజ, మనోజ్‌కుమార్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలస్థాయి గణిత ప్రతిభాపోటీలను మంగళవారం నిర్వహించారు.

చొప్పదండి: విద్యార్థులు ప్రాథమిక గణితంపై పట్టు పెంచుకోవాలని ఎంఈవో దీక్షితుల శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు.

హుజూరాబాద్: గణిత పోటీల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు.

గన్నేరువరం: గన్నేరువరం, జంగపల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గణిత పోటీలను గన్నేరువరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల విద్యాధికారి రామయ్య ప్రారంభించారు.

చిగురుమామిడి: మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి గణిత ప్రతిభాపోటీలను నిర్వహించారు. ఎంఈవో పావని సీల్డ్ కవర్ ఓపెన్ చేశారు.

శంకరపట్నం: కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత పోటీలు నిర్వహించారు. ఎంఈవో లక్ష్మినారాయణ బహుమతులు అందించారు.

క్రీడాపోటీలు సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి: గ్రామీణస్థాయి విద్యార్థుల్లో క్రీడానైపుణ్యం వెలికితీసేందుకు చేపట్టిన సీఎం కప్ క్రీడలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి తిరుపతిరావు, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్ కోరారు. పట్టణంలోని పాఠశాల మైదానంలో మంగళవారం క్రీడాపోటీలను నిర్వహించారు. ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఈవో దీక్షితుల శ్రీనివాస్, ఇప్పనపల్లి సాంబయ్య, గొల్లపల్లి అనూష తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం సీఎం కప్ మండలస్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడాపోటీలను ఎంపీడీవో భీమేశ్, తహసీల్దార్ రమేశ్, మున్సిపల్ కమిషనర్ అయాజ్ మంగళవారం ప్రారంభించారు.

సైదాపూర్: వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలు మండలస్థాయి అధికారులు ప్రారంభించారు. క్రీడలు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదం చేస్తాయని ఎస్ఐ తిరుపతి అన్నారు.

శంకరపట్నం: కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మంగళవారం మండలస్థాయి సీఎం కప్ బాలికల క్రీడాపోటీలు జరిగాయి. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి నాగార్జున, ఎంఈవో లక్ష్మినారాయణ, కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు.

గన్నేరువరం: విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని తహసీల్దార్ నరేందర్, మండల విద్యాధికారి రామయ్య అన్నారు. సీఎం కప్ క్రీడాపోటీలను గన్నేరువరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.

పీహెచ్‌సీ తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

హుజూరాబాద్: చెల్పూర్ గ్రామంలోని పీహెచ్‌సీని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఎన్‌సీడీ క్లినిక్‌ను పకడ్బందీగా నిర్వహించాలని, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. లెప్రసి సర్వేను ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని అన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాంకుమార్, జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ ప్రతాప్‌గౌడ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షలు



చిగురుమామిడిలో దీక్ష చేపట్టిన నాయకులు

చిగురుమామిడి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పేద ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నరేశ్, మండల నాయకులు జిల్లాల సురేశ్, ఎనగందుల అనిల్‌కుమార్, మాతంగి అనిల్, మేకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం మండల కోశాధికారి నిలిగొండ భిక్షపతి సంఘీభావం ప్రకటించారు.

సీసీఐ కేంద్రం తనిఖీ



పత్తి పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

రామడుగు: వెలిచాల గ్రామ కావేరి కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తనిఖీ చేశారు. పత్తి కొనుగోలులో సీసీఐ అధికారులు నిర్వహిస్తున్న పత్తి నాణ్యత పరీక్షలను తనిఖీ చేశారు. రైతులను సమస్యలడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్లు చేయాలని అధికారులకు సూచించారు.